


మిల్లర్లకు ముకుతాడు!



మిల్లర్ల అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను రూపొందించింది. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం కేటాయించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేయకుండా దారి మళ్లించడం, నాణ్యమైన బియ్యం ప్రైవేటుగా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఇటీవల పౌరసరఫరాల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిర్వహించిన సమావేశంలో నిబంధనల అమలు విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించినట్టు తెలిసింది. ఈ మేరకు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) విధివిధానాలను ప్రభుత్వం కఠినతరం చేసింది. ఇంతకు ముందులాగా ఇష్టానుసారంగా ధాన్యాన్ని మిల్లర్లకు ఇవ్వడానికి వీలులేకుండా నిబంధనల్లో మార్పులు చేర్పులు చేసింది. ముఖ్యంగా డిఫాల్టర్లయిన మిల్లర్లకు ధాన్యం కేటాయించరాదని నిబంధనల్లో పేర్కొన్నది. ఎలాంటి పూచీకత్తు లేకుండా ధాన్యం కేటాయించవద్దని పౌరసరఫరాల శాఖ ముఖ్యకార్యదర్శి చౌహాన్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు.

- సీఎంఆర్ నిబంధనలు ఇక కఠినతరం
- ఇష్టానుసారంగా ధాన్యం కేటాయింపులు ఉండవు
- 25 శాతం బ్యాంకు గ్యారెంటీ తప్పనిసరి
- బ్లాక్ లిస్టుల్లో డిఫాల్ట్ అయిన మిల్లర్లు
- నోడ్యూస్ సర్టిఫికెట్ సమర్పిస్తేనే ధాన్యం
- కలెక్టర్లకు సీఎంఆర్ పర్యవేక్షణ బాధ్యత
- జారీ అయిన కొత్త మార్గదర్శకాలు

హనుమకొండ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొందరు మిల్లర్లు సీఎంఆర్‌ను పక్కదారి పట్టించారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వానికి బాకీ పడిన బియ్యాన్ని ఇవ్వకుండా వారి పరపతితో తప్పించుకుంటున్నారు. రాష్ట్రంలో ప్రభు త్వం మారడంతో పౌరసరఫరాల శాఖలో లొసుగులను వెలికితీస్తోంది. గత ప్రభుత్వం హయాంలో బాకీపడిన సీఎంఆర్ మొత్తాన్ని వసూలు చేయడానికి అధికా రులు కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2022-23వ వానాకాలం, యాసంగి సీజన్‌లకు సంబంధించి దిగుబడి అయిన బియ్యాన్ని మిల్లింగ్ కోసం మిల్లర్లకు కేటాయించగా ఇందులో వానాకాలం సీజన్‌కు సంబంధించి 94 శాతం వరకు బియ్యం రాగా, యాసంగి సీజన్‌లో మిల్లింగ్ 24 శాతం పూర్తయింది. మిల్లర్ల నుంచి పెద్ద మొత్తంలో బియ్యం రావలసి ఉంది. వాటి కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు నాలుగు సార్లు గడువు పొడిగించింది. అయినా స్పందనలేకపోవడంతో కొద్దిరోజులుగా ఉమ్మడి జిల్లాలోని రైస్ మిల్లులను విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. ఇందులో కొందరు మిల్లర్లు సీఎంఆర్ బియ్యాన్ని ప్రభు త్వానికి ఇవ్వకుండా దారి మళ్లించినట్టు వెల్లడవుతోంది. దీంతో అక్రమాలకు పాల్పడిన మిల్లలను సీజ్ చేసి మిల్లర్లపై కేసులు నమోదు చేస్తున్నారు. కొందరు మిల్లర్ల ఆస్తులను కూడా జప్తు చేసి వేలం కూడా వేస్తున్నారు.

కొత్త నిబంధనలు

మిల్లర్లు బాకీ పడిన మొత్తానికి 25 శాతం అదనంగా కలిపి ప్రభుత్వానికి బియ్యం అందజేయాలి. లేకపోతే క్రిమినల్ కేసులతో పాటు ఆర్ఆర్ చట్టాన్ని ప్రయోగించనున్నారు. డీఫాల్టర్లకు సీఎంఆర్ కేటాయించడాన్ని ప్రభుత్వం తప్పుపడుతోంది. నూటికి నూరు శాతం సీఎంఆర్ ఇచ్చిన వారికి ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం ఇవ్వాలని సూచించింది. రెండేళ్ల నుంచి మొదటి సారి డీఫాల్టర్ అయిన మిల్లర్లకు ధాన్యం కేటాయించొచ్చని పేర్కొన్నది. ఒకటి కంటే ఎక్కువసార్లు డీఫాల్టర్ అయిన మిల్లర్లు బకాయిలతో పాటు అదనంగా 25శాతం జరిమానాతో మొత్తం 125శాతం బియ్యాన్ని ఇస్తూ బ్యాంకు గ్యారెంటీ సమర్పించాలి. మిల్లింగ్ కోసం ధాన్యం తీసుకునే మిల్లర్లు ధాన్యం విలువకు అనుగుణంగానే బ్యాంక్ గ్యారెంటీ తప్పనిసరి అని.. దీని వల్ల మిల్లర్లు అక్రమంగా బియ్యం అమ్ముకోవడం తగ్గుతుందని ప్రభుత్వం భావి స్తోంది. ఇందుకు అనుగుణంగా నిబంధనలు సవరించింది. కేటాయించిన ధాన్యం మిల్లింగ్ కేపాసిటీని బట్టి మిల్లింగ్‌కు వచ్చే 15 రోజుల ముందే 25 శాతం బ్యాంకు గ్యారెంటీని సమర్పించాల్సి ఉంటుంది. లీజు మిల్లుదారుడైతే ధాన్యంలో 50 శాతం బ్యాంకు గ్యారెంటీ సమర్పించాల్సి ఉంటుంది. లీజు తీసుకున్న మిల్లులో గతంలో యజమాని సీఎంఆర్ డెలివరీ పెండింగ్ లేనట్లు పౌరసరఫరాల శాఖ జిల్లా మార్కెటింగ్ మేనేజర్ల (డీఎం) నుంచి నోడ్యూస్ సర్టిఫికెట్ తీసుకోవలసి ఉంటుంది. ఈ మేరకు అగ్రిమెంట్ చేసుకున్న తర్వాతే మిల్లులకు కేటాయింపులు ఉంటాయి.



అంతేకాకుండా రైస్‌మిల్లర్ల అసోసియేషన్ నుంచి ఇద్దరు మిల్లర్ల ద్వారా హామీ పత్రం అందజేయాల్సి ఉంటుంది. రెవన్యూ రికవరీ యాక్ట్ అమలులో ఉన్న మిల్లర్లకు ధాన్యం కేటాయింపులు ఉండవని మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొన్నారు. గతంలో అక్రమాలకు పాల్పడినట్టు తేలిన మిల్లర్లకు, నకిలీ ట్రక్ షీట్లు సృష్టించిన కేసుల్లో ఇరుకున్నవారికి, 6ఏ ఈసీ యాక్ట్, క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నవారికి ఈ ఖరీఫ్ సీజన్ నుంచి ధాన్యం కేటాయించకూడదని, వీరికి ఈ సీజన్‌తో పాటు వచ్చే రెండు సీజన్ల వరకు వడ్లు ఇచ్చే ప్రసక్తే లేదని తెలుస్తోంది. డీఫాల్ట్ అయిన మిల్లర్లు బకాయిపడ్డ సీఎం ఆర్‌ను అప్పగించి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారుల నుంచి నో డ్యూస్ సర్టిఫికెట్ తీసుకుంటేనే కొత్తగా ధాన్యం కేటాయించనున్నారు. మిల్లర్లు లీజు డీడ్ ఇవ్వడంతో పాటు

మిగతా 7వ పేజీలో..

కొత్త పాలసీ ప్రకటిస్తేనే మిల్లింగ్

ప్రస్తుత వానాకాలం సీజన్‌లో కొనుగోలు కేంద్రాలు సన్నరకాల వరి ధాన్యమే భారీ రానున్నట్టు అంచనాల నేపథ్యంలో కొత్త పాలసీ ప్రకటిస్తే తప్ప ధాన్యాన్ని మిల్లింగ్ చేయబోమని మిల్లర్లు ప్రభుత్వానికి తేల్చిచెబుతున్నారు. ఈ మేరకు ములుగుతో పాటు మరి కొన్ని జిల్లాల రైస్ మిల్లర్ల సంఘాలు ఆయా జిల్లాల కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి నివేదించాయి. ప్రస్తుతం నిబంధనల ప్రకారం మిల్లర్లు క్వింటాలు ధాన్యాన్ని మిల్లింగ్ చేసి 67 కిలోల బియ్యాన్ని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) పౌరసరఫరాల కార్పొరేషన్ ద్వారా కస్టమ్ మిల్లింగ్ రైస్ కింద అప్పగించాల్సి ఉంటుంది. అయితే దొడ్డురకం ధాన్యం మిల్లింగ్ చేస్తే క్వింటాలుకు సగటున 67 నుంచి 68 కిలోల బియ్యం వస్తుంది. సన్న రకాలకు సంబంధించి మాత్రం కొనుగోలు కేంద్రాల్లో 17 శాతం తేమతో ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసి మిల్లింగ్ చేస్తే సగటున 67 కిలోల బియాన్ని సీఎంఆర్ కింద అప్పగించాలంటే క్వింటాలుకు 8 కిలోల వరకు నష్టం వస్తుందని, కనుక కొత్త పాలసీ ప్రకటిస్తే తప్ప ఈ సీజన్‌లో మిల్లింగ్ చేసే అవకాశం లేదని పేర్కొంటున్నారు.

రాజ్యాధికార చైతన్య దీప్తి సర్వాయి పాపన్న

- బీసీలంతా ఐక్యంగా రాజ్యాధికారం దిశగా పయనించాలి..
- గీతకార్మికుల బకాయిలను వెంటనే చెల్లిస్తాం..
- బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



లింగాలఘణపురంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం, ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

లింగాలఘణపురం, సెప్టెంబరు 29: బానిస బతుకులకు ఎదురొడ్డి, రాజ్యాధికారాన్ని సాధించిన బడుగుల చైతన్య దీప్తి సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం లింగాలఘణపురం మండల కేంద్రంలో గౌడసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న వీరోచిత పోరాటలు చేసి రాజ్యాధికారాన్ని సాధించిన గొప్ప మహనీయుడన్నారు. ఆనాటి పాలకులు తెలంగాణ వీరుల చరిత్రలను బాహ్య ప్రపంచానికి తెలియకుండా అడ్డుపడ్డారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం తెలంగాణ ప్రాంతానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, కొమురంభీం లాంటి మహనీయులను గౌరవించుకునే మార్పును సాధించగలిగామన్నారు. అయితే విగ్రహాల ఏర్పాటుతోనే లక్ష్యం నెరవేరినట్లు కాదని వాళ్ల ఆశయాల సాధన కోసం కృషి చేయగలిగినప్పుడే సార్థకత చేకూరుతందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌కు ప్రకారంగా కోర్టు తీర్పులకనుగుణంగా రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసేందుకు కులగణను వేగవంతం చేసేందుకు ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందన్నారు. గతప్రభుత్వం మాదిరిగా బీసీలకు అన్యాయం చేసే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అనేక పరిశోధనల అనంతరం గీతకార్మికులు తాటి చెట్ల పైనుంచి కిందపడి ప్రాణాలను పోగొట్టుకోకుండా కాటమయ్య రక్ష పేరిట సేఫ్టీ కిట్లను తయారు చేసిందన్నారు. ఇక నుంచి తెలంగాణలో తాటి చెట్లపై జారిపడే ప్రమదాలు లేకుండా దశల వారీగా తెలంగాణ మొత్తం గీతకార్మికులకు సేఫ్టీ కిట్లను అందజేస్తుందన్నారు. ఇందుకోసం శిక్షణ ఇచ్చేందుకు కుల సంఘాల ప్రతినిధులు నైపుణ్యత గల వాళ్లు ముందుకు రావాలని సూచించారు. గీతకార్మికులకు ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను దసరాలోగా చెల్లించేందుకు ఆర్థిక శాఖను ఆదేశిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కులవృత్తికి మాత్రమే ప్రాధాన్యతనివ్వకుండా తమ బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించేందుకు తల్లిదండ్రులు పాటుప డాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 25వేల పాఠశాలల్లో 1100 కోట్లతో పాఠశాలలను అభివృద్ధి చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఉచిత విద్యుత్, ఉచితంగా తాగునీరు ఇస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే 19వేల మంది టీచర్లకు ప్రమోషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీ ద్వారా మరుగున పడుతున్న కులవృత్తులకు మారుతున్న కాలానికనుగుణంగా ప్రభుత్వం సాంకేతిక శిక్షణ ఇచ్చి జీవనోపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందన్నారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ జనగామ జిల్లా అనేక పోరాటాలు చేసిన మహనీయులకు పుట్టినిల్లుగా పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ లాంటి మహనీయుల చరిత్రలను తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత జయంతి వర్థంతి కార్యక్రమాల ద్వారా స్మరించుకుంటున్నామన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పోరాటాల గడ్డ జనగామ మట్టిలోనే ప్రశ్నించేతత్వం ఉందన్నారు. చిన్నతనంలోనే నాన్నను కోల్పోయి బానిస బతుకులకు వేసారి అమ్మను ప్రశ్నించిన సర్దార్ సర్వాయి పాపన్న అమ్మ సొమ్ములను తీసుకుని సొంతంగా మిల్ట్రీ ప్లాటూన్ ఏర్పాటు చేసుకున్న ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ భీం శర్మ, ఆర్డీవో కొమురయ్య, విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షులు దూసరి గణపతి పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్‌గా ఫణిందర్

రాంనగర్, సెప్టెంబరు 29: వరంగల్ ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్‌గా డి.ఫణిందర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత నెలలో రిజిస్ట్రేషన్ శాఖలో జరిగిన బదిలీల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బదిలీల ప్రక్రియను సమీక్షించి పలువురిని బదిలీ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు పలువురు రిజిస్ట్రార్‌లను శనివారం బదిలీ చేశారు. ఖమ్మం నుంచి బదిలీపై వచ్చి వరంగల్ ఆడిట్ రిజిస్ట్రార్‌గా కొనసాగుతున్న ఫణిందర్‌ను రిజిస్ట్రార్‌గా నియమించారు. అయితే రిజిస్ట్రేషన్ డీఐజీ సుభాషిణికి ఆడిట్ విభాగం అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా, రిజిస్ట్రార్‌గా నియమించబడిన ఫణిందర్ సోమవారం బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది. ఇక్కడి నుంచి బదిలీపై హైదరాబాద్‌కు వెళ్లిన రవి తిరిగి ఇక్కడికి వస్తాడని ఇన్నాళ్లు జరిగిన ప్రచారానికి ఫణిందర్ నియామకంతో తెరపడినట్లు అయింది.



రామలింగేశ్వర స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

రామప్పలో భక్తుల సందడి

వెంకటాపూర్(రామప్ప), సెప్టెంబరు 29: మండలంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం సెలవుదినం కావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, పర్యాటకులు తరలివచ్చారు. అమెరికా దేశస్థుడు డేవిడ్ సందర్శించారు. రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకుల నురచి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవాలయ శిల్పకళా సంపదను వీక్షించి ఆలయ చరిత్ర, విశిష్టత గురించి గైడ్‌లను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి సరస్సు వద్దకు చేరుకుని ప్రకృతి అందాలను ఆస్వాదించారు.



నిడిగొండ సంపు వద్ద సాల్టినేషన్ టెస్టు నిర్వహిస్తున్న ఎన్‌పీడీసీఎల్ లైన్‌మెన్ రమేష్ తదితరులు

ఆవిర్లు కక్కుతున్న సంపు నీరు

- నిడిగొండలోని ఓ ఇంట్లో ఘటన
- ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు
- విచారణ చేస్తున్న అధికారులు

రఘునాథపల్లి, సెప్టెంబరు 29: ఓ సంపులోని నీరు వేడెక్కి ఆవిర్లు కక్కుతోంది. ముట్టుకుంటే చేతికి బొబ్బలే వచ్చాయి. ఈ విచిత్ర సంఘటన రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

గ్రామానికి చెందిన జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులందరూ నెల కిందట ఇంటికి తాళం వేసి ఊరికివెళ్లారు. ఆదివారం ఇంటికి చేరుకున్న జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటి పరిసరాలను శుభ్రం చేసేందుకు నీటి కోసం సంపుపై ఉన్న మూతను తీయగా ఒక్కసారిగా సంపు నుంచి వేడితో కూడిన ఆవిరి బయటకు వచ్చింది. సంపు నీటిలో చేయి పెట్టగానే కాలి బొబ్బలు వచ్చాయి. దీంతో భయభ్రాంతులకు గురైన స్థానిక యువకులు.. చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డికి సమాచారం ఇవ్వగా, అక్కడికి చేరుకున్న ఆయన.. సంపు చుట్టూ పరిసరాలను నిశితంగా పరిశీలించారు. సంపునకు ఎలాంటి విద్యుత్తు కనెక్షన్ లేదని నిర్ధారించుకుని పక్కనే పది అడుగుల దూరంలోని ఇతరులు ఇళ్లల్లో ఉన్న సంపులలోని నీటిని పరీక్షించారు. జైపాల్ రెడ్డి ఇంటిలోని సంపు నీరు మాత్రమే వేడిగా ఉన్నట్లు నిర్ధారించుకున్న రత్నాకర్‌రెడ్డి.. ఈ విషయాన్ని స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు తెలుపగా వారు వచ్చి సాల్టినేషన్ పరీక్ష చేయగా ఏమి తేలలేదు. సంపులోని నీటిని పూర్తిగా తీసేసి కొత్త నీటిని నింపి చూస్తేగాని స్పష్టత వచ్చే అవకాశముందని రత్నాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రత్నాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సంపులోని నీరు వేడెక్కడం అనే ప్రక్రియ గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారణ వల్ల జరుగొచ్చునని, అలాగే సంపు కింది భాగాన క్లోరో ఫ్లోరో కార్బన్స్ వాయువుల ఉద్గారణం వల్ల భూమి ఆ పరిసర ప్రాంతంలో వేడెక్కడంవల్ల కుడా సంపులోని నీరు వేడెక్కే అవకాశముందన్నారు. సంపు నీటి నుంచి వేడితో కూడిన ఆవిరి రావడంతో విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా, ఎన్‌పీడీసీఎల్ నిడిగొండ లైన్‌మెన్ రమేష్, ఏఎల్ఎం మదార్ సాల్టినేషన్ టెస్టు నిర్వహించి, సంపులో ఎలాంటి మోటారు కానీ, కరెంటు కనెక్షన్ కానీ లేదని తేల్చి చెప్పారు. మిషన్ భగీరథ డీఈ కరణ్‌కుమార్‌ను సంపు నీరు వేడెక్కడానికి గల కారణాలపై వివరణ కోరగా, సంపునీటిలో బ్లీచింగ్ పౌడర్ కలిపి సంప్‌పై మూత పెట్టడం వల్ల వేడెక్కి ఉండవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కళతప్పుతున్న తాటికొండ కోట

- కాలగర్భంలో కలిసిపోతున్న కట్టడాలు
- పాపన్న ఖిలా పర్యాటక కేంద్రమయ్యేనా..?
- పట్టించుకోని పాలకులు, అధికారులు

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 29 : అది శత్రుదుర్భేద్యమైన దుర్గం.. రాతి బురుజు.. అడుగడుగునా రాజసం ఉట్టిపడేలా అలనాటి రాతి కట్టడాలు, కళాఖండాలు.. నిలయమైన ఉన్న సర్వాయి పాపన్న నిర్మించిన తాటికొండ ఖిలా పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో క్రమక్రమంగా ప్రభావాన్ని కోల్పోతోంది. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని తాటికొండ గ్రామంలో ఖిలాగుట్ట పైన గుట్ట దిగువ భాగాన పాపన్న నిర్మించిన కోట గోడలు, గడీ కాలక్రమేణ శిథిలావస్థకు చేరుతున్నాయి. శిథిలమవుతున్న కట్టడాలను పునరుద్ధరించినట్లయితే ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా విలసిల్లుతుందని ప్రజలు కోరుతున్నారు.



తాటికొండ ఖిలా గుట్ట

అడుగులు ముందుకు పడేనా..?

పాపన్నకోటను పర్యాటక కేంద్రంగా మార్చే దిశగా 2019 అక్టోబర్ మాసంలో వరంగల్ నిట్ ప్రొఫెసర్, సివిల్ ఇంజనీర్ కామేశ్వరరావు ఆధ్వర్యంలోని ఇంజనీర్ల బృందం కోటను పూర్తిస్థాయిలో పర్యటించి అభివృద్ధి చేయడానికి గాను నివేదిక రూపొందించి అప్పటి ప్రభుత్వానికి నివేదించారు. తదనంతరం అప్పటి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గ్రామ నాయకులు కలిసి కోటను అభివృద్ధి చేయాలని వినతి పత్రం అందించారు. మంత్రి ఆదేశాల మేరకు పురావస్తుశాఖ అధికారులు 2021 జూలై 9న కోటను సందర్శించి కోట అభివృద్ధికి చేయాల్సిన పనులకు ఎస్టీమేషన్‌లు తయారు చేసుకొని వెళ్లారు. పురావస్తు శాఖ అధికారులు వచ్చి వెళ్లి మూడేళ్ల పూర్తి కావస్తున్నా ఖిలాకోటను పట్టించుకున్న నాథుడే లేకుండా పోయారు. గత ప్రభుత్వంలో చారిత్రాత్మక కట్టడాలను పర్యాటక కేంద్రంగా గుర్తిస్తామని చెప్పి నివేదికలు తయారు చేయించి చివరకు మొండిచేయి చూపెట్టింది. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైన పాపన్న ఖిలాకోటను గుర్తించి అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా ప్రకటించి భాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఎంతో ఘన చరిత్ర కల్గిన ఖిలాకోటను కాంగ్రెస్ ప్రభుత్వం పర్యాటక క్రేంద్రంగా మార్చి పాపన్న చరిత్రను వెలికి తీసుకురావాలని చరిత్రకారులు కోరుతున్నారు.

వ్యాసంలో పాపన్న చరిత్ర

1874 సంవత్సరంలో ఇంగ్లాండు రచయిత జేపి బోయేల్ ఇండియన్ ఆంటీ క్యూరీ ఇంగ్లీషు దిన పత్రికలో పాపన్న తాటికొండలో జన్మించినట్లుగా తన వ్యాసంలో ప్రచురించినప్పటికీ ఇక్కడ జన్మించలేదని పాపన్న చరిత్రను వక్రీకరిస్తున్నారని గ్రామానికి చెందిన వారు వివరిస్తున్నారు. రజాకార్ల దోపిడీ నుంచి ప్రజలను రక్షించుకోవడానికిగాను ఖిలాషాపూర్‌లో కోటను నిర్మించాడనే నానుడి ఉందన్నారు.

పాపన్న చరిత్ర...

16వ శతాబ్ధంలో మొగలాయి చక్రవర్తులను గడగడలాడించిన స్వయంపాలన కోసం కుతుబ్‌షాహీలను ఎదిరించి ప్రత్యేక రాజ్యాన్ని స్థాపించి భారతదేశ చరిత్రలోనే మొట్ట మొదటి బహుజనుల పాలకుడిగా సర్వాయి పాపన్న నిలిచాడు. సముద్ర మట్టానికి సుమారు మూడు వేల అడుగుల ఎత్తున పాపన్న రాజ్యంను నిర్మించడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఖిలాగుట్ట పైన అద్భుతమైన కట్టడాలను నిర్మించిన ఘనుడు పాపన్న. శత్రు రాజ్యాలపై దాడులను కొనసాగించుట కోసం సైనిక బలగాలను మోహరించేందుకు గాను అనువైన ప్రాంతాన్ని ఎంచుకోవడంలో భాగంగానే తాటికొండ గ్రామాన్ని ఎంచుకున్నాడని చరిత్ర కారులు వివరిస్తున్నారు. మొగలుల సైన్యాన్ని ఎదుర్కోవడానికి గాను గుట్ట దిగువభాగన 500 ఎకరాల స్థలంలో వెపన్స్ కర్మాగారాన్ని ఏర్పరిచి ఇక్కడ లభ్యమయ్యే చిట్టిరాళ్లను కరిగించి ఇనుపగుండ్లను రూపొందించి వాటితో శత్రుమూకలపై దాడులు చేసి ప్రజలకు అండగా పాపన్న నిలిచాడు.

ఖిలాగుట్ట విశేషాలు..

సర్వాయిపాపన్న ఖిలాగుట్టపై అబ్బుర పరిచే నిర్మాణాలు చూపరులకు ఎంతో ఆసక్తిని కలిగిస్తోంది. గుట్టపైన నిర్మించిన కోట వద్దకు వెళ్లడానికి గాను రాతి కట్టడాలతో ఏర్పాటు చేసి ప్రవేశద్వారాలు దాటనిదే ముందుకు వెళ్లకుండా ఉన్నటువంటి నిర్మాణం తీరు చూడముచ్చటగా ఉంది. గుట్ట పైన విభిన్న రకాల ఏడు గుండాలు నేటికి ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయి. గుట్టపై 100ఎకరాల విస్తీర్ణంతో చదునైన ప్రదేశం విస్తరించి ఉంది. గుట్ట పైన శివలింగాలు దర్శనమిస్తున్నాయి.




కోటలోకి వెళ్లడానికి గుట్ట పైన ఉన్న మొదటి ప్రవేశ ద్వారం



ఖిలాగుట్ట పైన ఉన్న పురాతన నీటి కోనేరు

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30,9.45,12.15,12.25,12.30,12.45,1.00,3.30,3.45,3.45,4.00,4.15,6.45,7.00,7.05,7.15,7.30,10.00,10.05,10.25,10.30,10.45

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30,10.00,11.35,11.55,12.10 …

MASS JATHARA



వరంగల్ · నిజామాబాద్ · ఆదిలాబాద్ · మెదక్ · మహబూబ్‌నగర్ · ఖమ్మం · రంగారెడ్డి · కరీంనగర్ · నల్గొండ · రాయచూర్


చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

వేలేరు, సెప్టెంబరు 29: చెట్టుపై నుంచిపడ్డ సూత్రపు కనుకయ్య (60) అనే వృద్ధుడు మృతి చెందినట్టు ఎస్సై సురేష్ ఆదివారం తెలిపారు. వేలేరు మండల కేంద్రానికి చెందిన కనుకయ్య ఈనెల 15న గ్రామంలో వినాయకుడికి పూజ కోసం పూలను కోసేందుకు ఇంటి నుంచి వెళ్లాడు. చెట్టు ఎక్కి పూలను కోస్తుండగా కాలుజారి చెట్టుపై నుంచి కనుకయ్య కిందపడిపోవడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతుడి కుటుంబానికి సాయం

ధర్మసాగర్, సెప్టెంబరు 29: ఇటీవల ధర్మసాగర్ మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన ధార కనుకయ్య (60) కుటుంబాన్ని పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్, ప్రభుదేవ్, తరుణ్, రాకేష్, ఆగస్టిన్ పాల్గొన్నారు.

అక్టోబర్ 3న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్

SRI VIJAYA FILMS

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

BLOCKBUSTER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (175/- 110/- 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి (150/- 100/- 50/-) 11.15,2.30,6.15,9.30	కృష్ణ - కాటెదాన్ 2.00,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ (150- 100/- 50/-) 3.00pm	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ (150/- 100/-) 11.15,6.15	భుజంగ 70 - జీడిమెట్ల (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 - శంషాబాద్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00
తాకట్లూరి 70 - ఇసిఐఎల్ (150/- 75/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి క.మం - అల్వాల్ (150/- 100/- 70/-) 11.00,2.00,6.00,9.00
విశ్వేశ్వర మల్టీప్లెక్స్ - ఖైరతాబాద్ (235/- 175/- 150/- 50/-) 2.45pm	

GLOBAL CINEMAS RELEASE

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739



ట్రాఫిక్ అధికారులకు బాడీ వార్న్ కెమెరాలు అందిస్తున్న ఏసీపీ సత్యనారాయణ

ట్రాఫిక్ పోలీసులకు బాడీ వార్నింగ్ కెమెరాలు

- దాడుల నియంత్రణకు పోలీసుశాఖ నిర్ణయం
- ప్రతీ స్టేషన్‌కు మూడు చొప్పున కెమెరాలు అందజేత

హనుమకొండ టౌన్, సెప్టెంబరు 29: డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మందుబాబులను కట్టడి చేసేందుకు ట్రైసిటీ పరిధిలోని ట్రాఫిక్ పోలీసుల చేతుల్లోకి బాడీ వార్న్ కెమెరాలు వచ్చినట్లు వరంగల్ ట్రాఫిక్ ఏసీసీ సత్యనారాయణ తెలిపారు. మందుబాబులు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ హెచ్చరించారు. ట్రైసిటీ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలతో పాటు శాంతిభద్రతల పర్యవేక్షణ విధులు నిర్వహించే సమయంలో ప్రజల నుంచి ఎదురయ్యే సమస్యలు, దాడుల నియంత్రణ కోసం పోలీసుశాఖ ప్రధాన కార్యాలయం నుంచి బాడీ వార్న్ కెమెరాలు మంజూరైనట్లు తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లకు ఒక్కొక్క పోలీస్‌స్టేషన్‌కు మూడు బాడీ వార్న్ కెమెరాలను ఆదివారం ఆయా పోలీస్‌స్టేషన్ అధికారులకు అందజేసినట్లు ఏసీపీ తెలిపారు. ఇకపై నగరంలో ట్రాఫిక్ పోలీసుల అధికారులు బాడీ వార్న్ కెమెరాలు ధరించి తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. తనిఖీల సమయంలో ఎవరైనా వాహనదారుడు పోలీసులపై దాడులకు పాల్పడిన, దూషించి విధులకు ఆటంకం కలిగించే ప్రవర్తించిన పోలీసు అధికారి యూనిఫామ్‌పై ఉన్న కెమెరా సంఘటనాస్థలంలో వాస్తవాలను చిత్రీకరిస్తుందన్నారు. ట్రాఫిక్ అధికారులు తనిఖీ సమయంలో పారదర్శంగా విధులు నిర్వర్తించేందుకు సైతం అనువుగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు షూకూర్, రామకృష్ణ, నాగబాబు, ఎస్సైలు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

వరంగల్ మెడికల్, సెప్టెంబరు 29: భూపాలపల్లి జిల్లాలోని ముత్య కిడ్నీ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యులు డాక్టర్ బచ్చు చందు క్రిష్ణ, డాక్టర్ మన్నెం శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్ పాపయ్య నిర్మల్ హూదోట, డాక్టర్ సందీప్ మాచర్ల పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, క్రియాటిన్, సీబీపీ లాంటి రోగ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా చేశారు. సుమారు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

సైన్స్ సెంటర్ దశ మారేనా?

- 9 ఏళ్లుగా అరకొర నిధులతోనే నిర్వహణ ● రూ. 4 కోట్లతో మరమ్మతులకు కూడా ప్రతిపాదనలు
- ఎమ్మెల్యే నాయిని చొరవతో అభివృద్ధికి ముందడుగు ● జనవరి లోపు పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 29 : విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజల్లో సైన్స్ పట్ల అవగాహన కల్పించేందుకు శాస్త్రీయ దృక్పథం, ఆలోచన విధానాలను పెంపొందించేందుకు వరంగల్‌లో ఏర్పాటు చేసిన రీజనల్ సైన్స్ సెంటర్ నిధుల లేమిలో కొట్టుమిట్టాడుతోంది. టీజీకాస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైన్స్ సెంటర్‌కు గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. సైన్స్ సెంటర్ నిర్వహణ, అభివృద్ధి కోసం సాలీన రూ. 60లక్షలు మంజూరు చేసి అందులో సగభాగం సైన్స్ సెంటర్ నిర్వహణకు, మరో సగం నిధులు అభివృద్ధి కోసం వెచ్చించే విధంగా ప్రణాళికలు రూపకల్పన చేసింది. ప్రభుత్వం ప్రారంభం నాటి నుంచి ఇప్పటి వరకు అందులో 10 శాతం నిధులను సైతం విదిలించలేదు. సైన్స్ ఉపకరణాలు పాడైపోతే వాటి సరి చేయించడం ఇబ్బందిగా మారుతోంది. దీంతో పదుల సంఖ్యలో ఉపకరణాలు అందుబాటులో లేకుండా పోతున్నాయి. 69 ఉపకరణాలు ఉండగా అందులో 20 వరకు పనిచేయకుండా ఉన్నాయి. ప్రభుత్వం నుంచి నిర్వహణ, అభివృద్ధి నిధులు నిలిచిపోవడంతో పనిచేయని ఉపకరణాలను సరిచేసేందుకు నిధులు లేవు. సందర్శకుల నుంచి వసూలు చేస్తున్న రుసుముతోనే బొటాబొటి నిర్వహణ పనులు చేపడుతున్నారు. నిధుల లేమితో నిర్వహణ కష్టమవుతున్నట్లు కనిపిస్తోంది. సందర్శకులు తాకిడి తక్కువగానే ఉంటున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు ఆశించిన మేరకు సైన్స్ సెంటర్‌ను సందర్శించడం లేదు. ఆ మేరకు సంబంధిత విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు కనిపించడం లేదు.

1999లో బీజం..

ఉన్నత లక్ష్యంతో ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెండు సైన్స్ కేంద్రాలను నెలకొల్పాలని ప్రతిపాదించి ఒకటి వరంగల్, మరొకటి విజయవాడలో నెలకొల్పేందుకు 1999లో భూమిపూజ చేశారు. వరంగల్‌లోని హంటర్ రోడ్డులో 14.3 ఎకరాల సువిశాల ఎత్తైన స్థలంలో దీని నిర్మాణం కోసం రూ. 5.68 కోట్లు వెచ్చించారు. 2015 అక్టోబర్ 21న అప్పటి ఉప ముఖ్యమంతి కడియం శ్రీహరి చేతుల మీదుగా రీజనల్ సైన్స్ సెంటర్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి తెలంగాణ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి(తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ - టీజీసీఓఎస్‌టీ (టీజీకాస్ట్)) ఆధ్వర్యంలో సైన్స్ సెంటర్ నడుస్తోంది. రూ.5కోట్లు భవన నిర్మాణం, ఇతరత్రా సౌకర్యాల కోసం ఖర్చు చేస్తే రూ.68లక్షలను సైన్స్ ఉపకరణాలను ఏర్పాటు చేసేందుకు వెచ్చించారు. ఇందులో 59 ఇండోర్ సైన్స్ ఉపకరణాలు ఉండగా 10 అవుట్‌డోర్ ఉపకరణాలు ఉన్నాయి. ఏటా రూ.60లక్షలను నిర్వహణ అభివృద్ధి కోసం సైన్స్ సెంటర్‌కు నిధులు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నప్పటికీ ఆ మేరకు నిధులు మంజూరు చేయకపోవడంతో సైన్స్ సెంటర్ నిర్వహణ భారమవుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం రోజున రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ వాణీప్రసాద్ రీజనల్ సైన్స్ సెంటర్‌ను సందర్శించారు. ఇక్కడి పరిస్థితులను గమనించిన ఆమె సెంటర్ మరమ్మతుల కోసం వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అప్పటి కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను ఆదేశించారు. దీంతో కుడా ఇంజనీర్ల బృందం సైన్స్ సెంటర్‌లో మరమ్మతులు, అభివృద్ధి పనుల కోసం రూ.4కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఆ పనులు త్వరలోనే పట్టాలెక్కనున్నాయి. ఇప్పటికైనా వరంగల్‌లోని రీజనల్ సైన్స్ సెంటర్‌కు మహర్దశ పట్టనుంది.



సైన్స్ సెంటర్ ముఖద్వారం

పాక్షికంగా శిథిలావస్థకు భవన సముదాయం

సైన్స్ సెంటర్ భవనం పాక్షికంగా శిథిలమవుతోంది. బయట గోడలకు ఎలివేషన్‌గా అలంకరించిన టైల్స్ ముక్కలు రాలిపోతున్నాయి. ఇక లోపలి గోడలు పాడవుతున్నాయి. స్లాబ్ కురుస్తుండటంతో గోడలు తడిబారి అక్కడక్కడ పాడైపోయాయి. భవనానికి ఉన్న అద్దాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. సైన్స్ సెంటర్‌లో 69 సైన్స్ ఉపకరణాలు ఉండగా అందులో 20పూర్తిస్థాయిలో పనిచేయడం లేదు. మరికొన్ని పాక్షికంగా పనిచేయడం లేదు. ఇకమూడు టెలిస్కోపులుండగా ఒక్కటి మాత్రమే పనిచేస్తోంది.

ప్రతిపాదిత పనులు ఇవే..

కుడా ఇంజనీర్ల బృందం భవనానికి మరమ్మతులు, సైన్స్ సెంటర్ చుట్టూ ఉన్న పరిసరాల్లో ఉన్న పెద్ద పెద్ద రాళ్లపై శాస్త్రవేత్తల బొమ్మలు, సెంట్రల్ ఏసీ, సెంటర్ చుట్టూ గ్రీనరీ, ప్రహరి నిర్మాణంకోసం రూ.4కోట్లతో ప్రతిపానలు సిద్ధం చేశారు. ఆ తర్వాత కొత్తపరికరాల కోసం మరోసారి ప్రతిపాదనలు సిద్ధం చేసి కొత్త పరికాలు సమకూర్చేందుకు సైతం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

విడుదలైన నిధులు

- 2020 వరకు అంతంత మాత్రంగానే విడుదలైన నిధులు ఆ తర్వాత ఒక్క పైసా కూడా విడుదల కాలేదు.
- 2014-15లో రూ. 15,12000 ప్రతిపాదించి అంతే నిధులు విడుదల చేశారు.
- 2015-16లో రూ. 6 లక్షల రూపాయలు ప్రతిపాదించి రూ. 3 లక్షలు మాత్రమే మంజూరు చేశారు.
- 2016-17లో రూ. 6 లక్షల రూపాయలు ప్రతిపాదించి రూ. 3 లక్షలు మాత్రమే మంజూరు చేశారు.
- 2017-18లో రూ. 6 లక్షలు ప్రతిపాదించి రూ. 2.7 లక్షలు మంజూరు చేశారు.
- 2018-19లో రూ. 6 లక్షలు ప్రతిపాదించి రూ. 90 వేలు మంజూరు చేశారు.
- 2019-20లో రూ. 76 వేలు ప్రతిపాదించి రూ. 39 వేలు మంజూరు చేశారు.

ఎమ్మెల్యే నాయిని చొరవతో ముందడుగు

తన నియోజకవర్గంలోని రీజనల్ సైన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేసేందుకు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నారు. ఆయన చొరవతో సైన్స్ సెంటర్ అభివృద్ధి పనులకు ముందడుగులు పడుతున్నాయి. ఇటీవల జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీకాస్ట్ మెంబర్ సెక్రెటరీ డాక్టర్ సుంకె రాజేంద్రప్రసాద్ తదితరులతో కలిసి కుడా ప్రతిపాదించిన రూ.4కోట్ల పనుల వివరాలను పర్యవేక్షించేందుకు సైన్స్ సెంటర్‌ను సందర్శించారు. ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ ఆదేశాలతో కదిలిన జిల్లా యంత్రాంగం కుడా ఆధ్వర్యంలో పనులకు శ్రీకారం చుట్టి జనవరిలోగా అవసరమైన వసతులను కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించే పనిలో పడ్డారు.



పాక్షికంగా శిథిలమైన సైన్స్ సెంటర్ భవన సముదాయం



సైన్స్ సెంటర్‌లోని కొన్ని సైన్స్ ఉపకరణాలు

మిల్లర్లకు ముకుతాడు!

(5వ పేజీ తరువాయి)

కేటాయించిన ధాన్యానికి బ్యాంక్ గ్యారెంటీ తప్పని సరికానున్నది. రైస్ మిల్లులు తమకు కేటాయించిన ధాన్యాన్ని ఏడాదిన్నర వరకు కూడా మిల్లింగ్ పూర్తి చేయ కుండా తమ వద్దే నిల్వ ఉంచుకుం టున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. తద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరగడం, ఎఫ్‌సీఐ రీయింబర్స్‌మెంట్ ఇవ్వడంలో ఆలస్యం చేయడం వంటి పరిణామా లు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో మిల్లులు సీఎంఆర్ కోసం ప్రతీ రోజు రెండు షిఫ్టుల్లో 16 గంటలు పని చేయాలని మార్గదర్శకాల్లో పొందుపరిచారు. ముడిబియ్యం ఇచ్చే రారైస్ మిల్లులకు వడ్లు కేటాయిస్తే 8 గంటల చొప్పున రెండు షిఫ్టుల్లో రోజుకు 16 గంటలు మిల్లింగ్ చేసి 75 రోజుల్లో కేటాయించిన ధాన్యంలో 67 శాతం రారైస్ ఇవ్వాల్సి ఉంటుంది. మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా ధాన్యం కేటాయించనున్నారు.

కలెక్టర్లకు బాధ్యతలు

జిల్లాల వారీగా రైస్ మిల్లుల్లో సాగే సీఎంఆర్‌పై కలెక్టర్లకే బాధ్యతలు అప్పగించనున్నారు. ధాన్యం కొనుగోళ్ల నుంచి మిల్లింగ్ వరకు వారే కీలకం. బాయిల్డ్ రైస్ మిల్లర్లు ఫోర్టిఫైడ్ రైస్ ఇచ్చేందుకు డిసెంబర్ 31లోగా ఎఫ్ఆర్‌కే బ్లెండింగ్, సోరెక్స్ మెషిన్లు అమర్చుకునేలా ఆయా జిల్లాల కలెక్టర్లు చర్యలు తీసుకొని వారికే ధాన్యం కేటాయించాల్సి ఉంటుంది. జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి అర్హత ఉన్న మేరకే ధాన్యం కేటాయించాలి. మిల్లులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కేటాయించిన ధాన్యం దారిమళ్లినా, ధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రైవేటుగా విక్రయించినా క్రిమినల్ చర్యలు తప్పనిసరి.



10 వ తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులతో గౌడ సంఘం నాయకులు

గౌడ విద్యార్థులు విద్యలో రాణించాలి

గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయ్యన్న గౌడ్

న్యూశాయంపేట, సెప్టెంబరు 29: గౌడ విద్యార్థులు విద్యా రంగంలో రాణించాలని గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్న గౌడ్ అన్నారు. 2023-24 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో 10 జీపీఏ సాధించిన 10 మంది గౌడ విద్యార్థులకు ఆదివారం హనుమకొండ హంటర్‌రోడ్‌లోని కాకతీయ గౌడ హాస్టల్‌లో ప్రశంసపత్రం, మెమొంటో, శాలువాతో సత్కరించి ఒక్కో విద్యార్థికి రూ.2000 నగదును సర్దార్ సర్వాయి పాపన్న, కౌండిన్య పరపతి సంఘం సహకారంతో అందజేశారు.

ఈ సందర్భంగా సాయన్న గౌడ్ మాట్లాడుతూ.. చదువు పేదరికానికి ఎప్పుడు అడ్డుకాకూడదని, విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో స్థిరపడి కులానికి, సమాజానికి సేవ చేయాలన్నారు. కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న, కౌండిన్య పరపతి సంఘం అధ్యక్షులు అంబాల సూర్యనారాయణ గౌడ్, గోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొడిశాల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుసూదన్ గౌడ్, కేయూ పాలక మండలి సభ్యులు చిర్ర రాజు గౌడ్, వరంగల్ గోపా అధ్యక్షులు డాక్టర్ భైరి లక్ష్మీనారాయణ గౌడ్, కౌండిన్య పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి గట్టు సత్యనారాయణగౌడ్, సభ్యులు బత్తిని రమేష్ గౌడ్, కొండ నరేందర్, పెరుమాండ్ల అనిల్ గౌడ్, గట్టు ప్రభాకర్ గౌడ్, కంకటి సాగర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు

రెండు మ్యాచ్‌లు గెలిచి ముందంజలో మహబూబ్‌నగర్ జట్టు



వరుసగా లీగ్‌లో రెండు మ్యాచ్‌లు గెలిచిన మహబూబ్‌నగర్ జట్టుతో జిల్లా సభ్యులు

వరంగల్ స్పోర్ట్స్, సెప్టెంబరు 29: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) సహకారంతో వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నగరంలోని వివిధ క్రీడా మైదానాల్లో నిర్వహిస్తున్న అండర్-19 అంతర్ జిల్లాల బాలుర క్రికెట్‌టోర్నీ పోటాపోటీగా కొనసాగుతున్నాయి. ఆదివారం కోమటిపల్లిలోని ఫోర్త్ క్లబ్ క్రికెట్ మైదానంలో మహబూబ్‌నగర్ - నల్లగొండ జట్ల మధ్య జరిగిన పోరులో మహబూబ్‌నగర్ జిల్లా జట్టు నల్లగొండ జట్టుపై వరుసగా రెండుసార్లు విజయం సాధించడంతో లీగ్‌దశలో ముందుంజలో ఉంది. అదేవిధంగా పూల్ ఏలోని వరంగల్ - మెదక్ జట్ల మధ్య మొగిలిచర్ల క్రీడామైదానంలో పోటీలు నిర్వహించగా ఆతిథ్య వరంగల్ జిల్లా జట్టు మెదక్ జట్టుపై విజయం సాధించి చెరొక విజయాన్ని అందుకొని సమంగా పోటీలో ఉన్నాయి.

రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి 8జట్లను ఎంపిక చేసి రెండు ఏ, బీ పూల్‌గా విభజించి అక్టోబరు 5వరకు పోటీలను నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ తెలిపారు. పూల్ ఏలో మహబూబ్‌నగర్, నల్లగొండ, వరంగల్, మెదక్ జిల్లాలకు చెందిన 4జట్ల మధ్య ఈ నెల 30వరకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పూల్ బీలోని ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జట్లకు అక్టోబరు 1నుంచి 5వరకు పోటీలను నిర్వహిస్తామన్నారు. కాగా కోమటిపల్లి ఫోర్త్‌క్లబ్ క్రికెట్ మైదానంలో మహబూబ్‌నగర్ - నల్లగొండ జట్ల మధ్య జరిగిన పోటీల్లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మహబూబ్‌నగర్ జట్టు నిర్ణీత 50ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 186 పరుగులు చెసింది. జట్టులోని ఓపెనర్ బ్యాట్స్‌మెన్ అబ్దుల్ రఫీ రెండు సిక్స్‌లు, 6ఫోర్ల సహాయంతో 71పరుగుల చేసి మహబూబ్‌నగర్ జట్టు గెలుపులో ముఖ్యభూమిక పోషించాడు. 187 పరుగుల లక్ష్యసాధనతో తదుపరి బ్యాటింగ్ బరిలోకి దిగిన నల్లగొండ జిల్లా జట్టు కేవలం 32ఓవర్లను ఎదుర్కొని 98పరుగులకే ఆలౌట్ కావడంతో మహబూబ్‌నగర్ జట్టు నల్లగొండ జట్టుపై 88పరుగుల తేడాతో రెండోసారి ఘన విజయం సాధించింది.

అదే విధంగా వరంగల్ - మెదక్ జట్ల మధ్య మొగిలిచర్ల క్రీడా మైదానంలో నిర్వహించిన పోరులో ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వరంగల్ జట్టు నిర్ణీత 50ఓవర్లగాను 49.2 ఓవర్లను ఎదుర్కొని 219పరుగుల చేసింది. 220భారీ పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు తదుపరి బ్యాటింగ్ బరిలోకి దిగిన మెదక్ జట్టు 29.4ఓవర్లను ఎదుర్కొని కేవలం 110పరుగుల వద్ద ఆలౌట్ కావడంతో వరంగల్ జట్టు మెదక్ జట్టుపై 109పరుగుల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. వరంగల్ జిల్లా జట్టులోని ఆల్‌రౌండర్ వితీష్ 31పరుగులు చేసి 3వికెట్లను తీయగా ఇదే జట్టుకు చెందిన మరో ఆల్ రౌండర్ రిశ్వాంత్ 3వికెట్లను తీసి వరంగల్ జిల్లా జట్టు గెలుపులో కీలక భూమిక పోషించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఖాజా, మాజీ కార్యదర్శి ఉదయభానురావు, సభ్యులు తోట రాము, మట్టెడ కుమార్, బండారి ప్రభాకర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



సభలో అభివాదం చేస్తున్న ఆదివాసీ ఎరుకల సంఘం నేతలు

ఏకలవ్య కార్పొరేషన్‌కు రూ.500కోట్ల బడ్జెట్ కేటాయించాలి

ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు

వడ్డెపల్లి, సెప్టెంబరు 29: ఏకలవ్య కార్పొరేషన్‌కు రూ.500కోట్ల బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి సభలో ఆయన మాట్లాడారు. ఎరుకల నిరుద్యోగ యువతి, యువకులకు గ్రూప్-1, 2, 3, 4 ఉద్యోగాల భర్తీ కోసం హైదరాబాద్ కేంద్రంగా ప్రత్యేక ఏకలవ్య స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా 50 వేల కుటుంబాలు పందుల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నాయని, పందులను షెడ్లలో పెంచుకోవడానికి ప్రతీ కుటుంబానికి రూ. 10 లక్షల వ్యక్తిగత రుణ సౌకర్యాన్ని కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇల్లులేని పేద ఆదివాసీ ఎరుకల కుటుంబాలకు ఏకలవ్య కార్పొరేషన్ ద్వారా ప్రతీ జిల్లాకు 500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ఎరుకల జాతి మూల పురుషుడు ఏకలవ్యుడి విగ్రహాన్ని ఏకలవ్య కార్పొరేషన్ నిధుల నుంచి ట్యాంక్ బండ్‌పై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ సభలో తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు లోకిని సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ఓని సదానందం, జిల్లా నాయకులు పల్లకొండ ప్రభాకర్, పులిచేరు సారయ్య, భూనాద్రి రంజిత్, మానుపాటి సురేందర్, విజయేందర్, భిక్షపతి, సాంబశివ, శ్రీనివాస్, అంబి రాజు, మేనగుర్తి రఘు, పల్లకొండ రవి, మానుపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పూట గడవని స్థితిలో క్రీడా కుసుమం

అనారోగ్యంతో అంతర్జాతీయ వాలీబాల్ మాజీ కోచ్ అవస్థలు

వైద్య చికిత్స కోసం అష్టకష్టాలు.. తాత్కాలికంగా చేరదీసిన శిష్యుడు



ఆదుకోవాలని వేడుకుంటున్న భిక్షపతి

కేసముద్రం, సెప్టెంబరు 29 : అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేసిన ఒకప్పటి వాలీబాల్ కోచ్ వృద్ధాప్యంతో ఆలనాపాలనా చూసేందుకు ఎవరూ లేక శిష్యుడి ఇంట్లో తలదాచుకున్నాడు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి పేరు వినగానే వాలీబాల్ క్రీడ గుర్తొస్తుంది. ఆ క్రీడలో ఉమ్మడి వరంగల్ జిల్లానే కాకుండా రాష్ట్ర స్థాయిలో ఎక్కడ క్రీడాపోటీలు నిర్వహించినా ఈ గ్రామానికే ప్రథమస్థానం. స్పైకింగ్‌లో నైపుణ్యం, బూస్టింగ్‌లో చురుకుదనంతో మెరికల్లాంటి క్రీడాకారులు తమ ప్రతిభను చాటుతారు. టెక్నికల్ ఆటను ప్రదర్శిస్తూ ఇట్టే ఆకట్టుకుంటారు. క్రీడాభిమానులు సైతం ఇనుగుర్తి టీం ఆటను ప్రత్యేకంగా, ఆసక్తిగా వీక్షిస్తారు. ఇక్కడి నుంచి ఎందరో క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిరిగారు అలాంటి ప్రతిభావంతులు తయారవడం వెనుక దివంగత కందునూరి కొమురయ్యతోపాటు ఆయన సహాయకుడు సట్ల భిక్షపతి కృషి ఎంతో ఉంది. మెరికల్లాంటి ఆటగాళ్లను తయారు చేసిన కోచ్ ఇప్పుడు దీన స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. పూటగడవని దుస్థితిని ఎదుర్కొంటున్నాడు. ప్రభుత్వం చేయూతనివ్వాలని, ఆలనాపాలనా చూసుకునేందుకు వృద్ధాశ్రమంలో చేర్పించాలని వేడుకుంటున్నాడు.

కొమురయ్యకు సహాయకుడిగా..

ఇనుగుర్తి గ్రామంలో జాతీయ, అంతర్జాతీయస్థాయికి ఎదిగి, ఉద్యోగాలు పొంది స్థిరపడిన క్రీడాకారులు 100 మందికిపైగా ఉన్నారు. అలాంటి క్రీడకు గ్రామంలో పునాది వేసింది దివంగత కందునూరి కొమురయ్య అయితే ఆయనకు సహచరుడిగా క్షేత్రస్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దింది కోచ్ సట్ల భిక్షపతి. 1973-1985 ప్రాంతంలో కోచ్‌గా కొనసాగి ఎంతోమందికి శిక్షణనిచ్చారు. అలాంటి కోచ్ ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాడు. 72 ఏళ్ల వయస్సున్న ఆయన గుండె, కిడ్నీ సంబంధించిన వ్యాధితో బాధపడుతూ చికిత్సపొందుతున్నారు. మరోవైపు షుగర్, బీపీ సైతం ఉన్నాయి. 1992లో కాన్సర్‌బారిన పడి చికిత్స తీసుకోగా నయమైంది. ఈ వ్యాధుల చికిత్స కోసం మందుల కొనుగోలు కోసం నెలకు రూ.15 వేలు ఖర్చవుతున్నాయి. సొంత ఇల్లు లేక ఒకప్పటి వాలీబాల్ శిష్యుడైన గంజి రాంమోహన్‌రెడ్డి మానవతా దృక్పథంతో తన ఇంట్లోనే ఆశ్రయమిచ్చి భోజనం పెడుతున్నాడు. ఆరోగ్యం సరిగాలేక వృద్ధాప్యంతో భిక్షపతి ఒకరి సహాయంతో కాలకృత్యాలు తీర్చుకోవడం ఆ తర్వాత ఎటూ వెళ్లలేని స్థితిలో మంచంలోనే ఉంటున్నాడు.

సరిపోని 'ఆసరా'..

ఆసరా పథకంలో భిక్షపతికి వృద్ధాప్యం పింఛను వస్తున్నప్పటికీ అవి ఏమూలాలకు సరిపోవడంలేదు. ఆయన శిక్షణలో క్రీడాకారులుగా ఎదిగి ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారు స్పందించి 2021లో రూ.70వేలు ఆర్థిక సహా యాన్ని అందించారు. అవి కూడా వైద్య చికిత్సలకు అప్పుడే అయిపోయాయి. జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారు లను అందించిన కోచ్‌కు ప్రభుత్వం నుంచి సహాయం అందకపోవడంతో గ్రామస్తులు సైతం విచారం వ్యక్తం చేస్తు న్నారు. పైగా తెలంగాణ ఉద్యమంలో భిక్షపతి క్రీయాశీ లకంగా పాల్గొన్నాడు. అలాంటి ఆయనను చూసుకునేం దుకు ఎవరూ లేక తాత్కాలికంగా శిష్యుని ఇంట్లో తల దాచుకొని పూటగడుపుతున్నాడు. ప్రస్తుతం తాను భిక్షాటన చేసే పరిస్థితి ఏర్పడిందని ఆత్మాభిమానం అడ్డువచ్చి ఆగా నని బోరుమని విలపిస్తూ భిక్షపతి చెబుతుండడం ఆయన దయనీయ స్థితికి అద్దం పడుతోంది. తనకు ప్రతీనెల మందులను అందజేసి తనను వృద్ధాశ్రమంలో చేర్పించాలని భిక్షపతి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు సహాయం చేసే వారు తనను చేరదీసిన శిష్యుడు గంజి రాంమోహన్‌రెడ్డి సెల్ నెంబర్ 97052 69535లో సంప్రదించాలని కోరారు. ఎవరైనా దయార్థహృదయులు, క్రీడాభిమానులు స్పందించి ఇనుగుర్తి ఐఓబీలోని ఐఎఫ్ఎస్‌సీ : ఐఓబీఏ0000920లోని తన ఖాతా నెంబర్ 092001000002553కు ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



ఇనుగుర్తిలోని తన ఇంట్లో వాలీబాల్ మాజీ కోచ్ భిక్షపతికి భోజనం పెడుతున్న శిష్యుడు రాంమోహన్‌రెడ్డి

మద్యం అమ్మకాలు నిలిపివేయాలని ర్యాలీ


మద్యం అమ్మకాలు నిలిపివేయాలంటూ పడమటి కేశ్వాపూర్‌లో ఆందోళన చేస్తున్న మహిళలు

బచ్చన్నపేట, సెప్టెంబరు 29: గ్రామంలో మద్యం అమ్మకాల ద్వారా కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని పడమటికేశ్వాపూర్ గ్రామానికి చెందిన మహిళలు ఆదివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించి, మూడు బెల్ట్‌షాపుల్లో దొరికిన మద్యం సీసాలను గ్రామ పంచాయితీల్లో భద్రపర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే మండల, జిల్లా అధికారులకు మద్యంను తమ గ్రామంలో అమ్మకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. గాంధీ జయంతి నుంచి ఎవరు గ్రామంలో అమ్మినా వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. తమ గ్రామానికి చెందిన వారికి వైన్స్ యజమానులు మద్యం సీసాలు ఇవ్వరాదన్నారు. కార్యక్రమంలో మహిళా ప్రతినిధులు వేములమ్మ, మౌసమ్మ, ఎల్లమ్మ, చంద్రమ్మ, కవిత, మహేశ్వరి, బాలమణి, రేణుక పాల్గొన్నారు.

కొమ్మూరిని విమర్శిస్తే ఊరుకునేది లేదు

- కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

జనగామ, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి): డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై ఇష్టారీతిన విమర్శలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బనుక శివరాజ్ యాదవ్, బడికె ఇందిర, మేడ శ్రీనివాస్, కామిడి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పరువు తీసే విధంగా కొంతమంది మాట్లాడటం సరికాదన్నారు. బీఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయి పార్టీ పరువు తీసే విధంగా కంచె రాములు, ఎర్రమల్ల సుధాకర్, వేమళ్ల సత్యనారాయణరెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాజకీయంలో ఎలాంటి మచ్చలేని కొమ్మూరిని నానా మాటలు అనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. జనగామలో రౌడీషీటర్‌గా పేరున్న వ్యక్తులు కొమ్మూరి గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే నాయకులు ఇష్టం లేకపోతే పార్టీకి రాజీనామా చేసి బయటకు వెళ్లిపోవచ్చన్నారు. కంచె రాములు గతంలో మునిసిపల్ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా గెలిస్తే కాంగ్రెస్ పార్టీ పిలిచి మునిసిపల్ వైస్ చైర్మెన్ పదవి ఇచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. అడ్డుగా ఉన్నాడని సొంత స్నేహితుడిని చంపిన మాట వాస్తవం కాదా అని నిలదీశారు. అనేక దోపిడీలు, హత్య కేసులు ఉన్న కంచె రాములును గత బీఆర్ఎస్ ప్రభుత్వం జనగామకు రాకుండా నగర బహిష్కరణ చేసింది మర్చిపోయావా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కౌన్సిలర్లను కిడ్నాప్ చేసి బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చేలా చేసి కాంగ్రెస్ పార్టీకి మునిసిపల్ చైర్మెన్ పదవి రాకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పేర్లు చెప్పుకొని పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. కొమ్మూరిని విమర్శించే నాయకుల చరిత్ర జనగామ ప్రాంత ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు పూర్తిగా తెలుసునని, అవన్నీ మర్చిపోయి కొమురవెల్లి దేవస్థానంలో తడిబట్టలతో ప్రమాణం చేద్దామనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని, లేదంటే పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్, బొట్ల శ్రీనివాస్, మంత్రి సుమలత శ్రీశైలం, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవ కమిటీ చైర్మన్‌గా చిట్ల ఉపేందర్‌రెడ్డి


ఉపేందర్‌రెడ్డి

లింగాలఘణపురం, సెప్టెంబరు 29: లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో రానున్న విజయదశమి(దసరా) ఉత్సవ కమిటీ చైర్మన్‌గా చిట్ల ఉపేందర్‌రెడ్డిని గ్రామస్తులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 2 నుంచి మొదలయ్యే బతుకమ్మ ఉత్సవాల నుంచి దసరా వరకు ఉత్సవాలను సంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్థులు కుల సంఘాలందరి సమక్షంలో ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బర్ల అబ్బసాయిలు, కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు కడకంచి ఆంజనేయులు, అధ్యక్షులు గొరిగె మల్లేశంలు ఉపేందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

సంస్మరణ సభను జయప్రదం చేయాలి

జనగామ కల్చరల్, సెప్టెంబరు 29: అమరజీవి బొట్ల శ్రీనివాస్ సంస్మరణ సభను జయప్రదం చేయాలని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్ కోరారు. ధర్మకంచ, గుండ్లగడ్డ, సంజయ్‌నగర్ ఏరియాలలో సభను జయప్రదం చేయాలని ఆదివారం సీపీఎం ధర్మకంచ శాఖ కార్యదర్శి బొట్ల శ్రావణ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల శేఖర్ హాజరై మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐలో చురుగ్గా పాల్గొని డీవైఎఫ్ఐ జనగామ డివిజన్ అధ్యక్షునిగా యువతరానికి ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, సీఐటీయూ పట్టణ నాయకులు కచ్చగల్ల వెంకటేష్, రాగల్ల రాంనర్సయ్య, పాము శ్రీకాంత్, బండ సౌందర్య, బొట్ల ప్రవీణ్, కొమురమ్మ, శాడ ప్రవీణ్, సుధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా సద్భావనా ర్యాలీ

జనగామ కల్చరల్, సెప్టెంబరు 29: బ్రహ్మర్షి పత్రీజీ గురువు ఆశీస్సులతో ఆదివారంపిరమిడ్ ధ్యాన మెగా శాఖాహార సద్భావనా ర్యాలీ ఘనంగా జరిగింది. పిరమిడ్ మాస్టర్లు ప్రెస్టన్ స్కూల్ గ్రౌండ్ నుంచి చౌరస్తా, హైదరాబాద్ రోడ్, కురుమవాడ, రైల్వే స్టేషన్, ఎస్ఎంఆర్ గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వంగాల రాజేందర్, అమృతం వీరస్వామి మాట్లాడుతూ శాఖాహారం అమృతాహారం, పిరమిడ్ శక్తి అద్భుత శక్తి, ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస, జీవించు, జీవించనివ్వు మొదలగు నినాదాలతో ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కడ్తాల్ పిరమిడ్ ట్రస్టు అధ్యక్షులు విజయ భాస్కర్‌రెడ్డి, భూపతి రాజు, బాలకృష్ణ, కిషన్‌రెడ్డి, అరుణ్ జ్యోతి, హనుమంతరావు, శైలజ మేడం, ఈశ్వరయ్య, దయాసాగర్, సత్యనారాయణ, మాధవి, నాగరాణి, శ్రీనివాస్, రవీందర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

సీతారం స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం

జనగామ కల్చరల్, సెప్టెంబరు 29: సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం చేస్తామని సీపీఎం జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ అన్నారు. ఆదివారం జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్ గ్రామ శాఖ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా మైలారం వెంకటయ్య జెండావిష్కరణ చేయగా అనంతరం జరిగిన మహాసభకు భైరగోని మల్లేశం అధ్యక్షత వహించగా నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే రోజుల్లో సీతారం ఏచూరి ఉద్యమ స్ఫూర్తితో మోదీ ప్రభుత్వం మెడలు వంచుతామన్నారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి అజ్మీరా సురేష్, తేజావత్ వసర్నం, సిద్ధయ్య, పుట్టపాక రాజశేఖర్, సిద్దన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

బచ్చన్నపేట, సెప్టెంబరు 29:మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన వేముల సురేష్ అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబానికి సామాజిక సేవకులు కోడూరి శివకుమార్‌గౌడ్ ఆదివారం అంత్యక్రియల కోసం రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాస్, స్వామి, రమేష్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి



ఆలీంపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ప్రబోధసేవా సమితి బాధ్యులు

బచ్చన్నపేట, సెప్టెంబరు 29: చిన్నప్పటి నుండి ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని, భగవద్గీతను చదివి అందులోని సారాంశాన్ని అర్థం చేసుకుని ధర్మబద్ధమైన జీవనం సాగించాలని త్రైత సిద్ధాంత ప్రబోధసేవా సమితి, ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఆలీంపూర్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఆధ్యాత్మికత వైపు అడుగులు వేసే అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో దేవేందర్, పంచాక్షరి, లత, లావణ్య, రామరాజు, కవిత, శంకరయ్య, ఉపేందర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

పాలకుర్తి, సెప్టెంబరు 29 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా ప్రభుత్వం అన్ని ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. ఇప్పటి వరకు అమలు చేస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, కళాశాలలు విధానాన్ని సమూలంగా మార్చే క్రమంలో ఎదురవుతున్న అన్ని రకాల సమస్యలను అన్ని కోణాల్లో ఆలోచించాలని కోరారు. ఉపాధ్యాయుల అభిప్రాయాలకు విలువ ఇవ్వాలని డిమాండ్ చేశారు,

డిగ్రీ కళాశాలల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి

జనగామ కల్చరల్, సెప్టెంబరు 29: ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ అన్నారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో సుమ పాల్గొని మాట్లాడారు. ప్రైవేటు డిగ్రీ కళాశాలలు విద్యార్థుల నుంచి అడ్మిషన్, పరీక్ష ఫీజులు అని అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. కాకతీయ యూనివర్సిటీ నిబంధనల ప్రకారం ఏ ఒక్క డిగ్రీ కళాశాలలో సరైన వసతులు లేవని మండిపడ్డారు. లేని పక్షంలో విద్యార్థులను సమీకరించి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యాకన్నా రాథోడ్, అనూష, ఆర్య, మురళికృష్ణ పాల్గొన్నారు.

నృత్య పోటీలకు విద్యార్థుల ఎంపిక


నృత్య పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

పాలకుర్తి, సెప్టెంబరు 29 : మండలంలోని వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి జానపద నృత్య పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో పి. నర్సయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని బీఈడీ కళాశాల విద్యాశాఖ, ఎస్సీఈఆర్టీ నిర్వహించిన జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలలో పాల్గొని ప్రభా పాటవా నైపుణ్యాలు ప్రదర్శించడంతో విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

పత్తి పంట క్షేత్ర ప్రదర్శన


పత్తి పంటను పరిశీలిస్తున్న రైతులు

నర్మెట, సెప్టెంబరు 29 : మండలంలోని ఆగాపేట గ్రామంలో ఓ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో పత్తి రకంపై ఆదివారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. క్షేత్ర ప్రదర్శనలో కంపెనీ రీజనల్ మేనేజర్ అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. రైతులు నాణ్యమైన పత్తి విత్తనాలు విత్తుకొని అధిక దిగుబడులు సాధించాలన్నారు. అనుకూల, ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే విత్తనాలను ఎంచుకోవాలన్నారు. రణధీర్ రకం అధిక దిగుబడులను ఇస్తుందన్నారు. క్షేత్ర ప్రదర్శనలో ఆగాపేట గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల రైతులు పాల్గొన్నారు.

దుర్గామాత పండుగ తేదీ ఖరారు


సమావేశంలో పాల్గొన్న సామాజిక వర్గాల నేతలు

జనగామ కల్చరల్, సెప్టెంబరు 29: జనగామ పట్టణం లోని బతుకమ్మ కుంట ప్రాంగణంలో ఉన్న విజయదుర్గామాత పండుగ తేదీని ఆదివారం ఖరారు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు జరిగిన సమావేశానికి వివిధ సామాజిక వర్గాల పెద్దలు, రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపార వర్గాల పెద్దలు, ప్రజాప్రతినిధులు హాజరై పండుగ నిర్వహణ విషయమై పురోహితులు చేసిన సూచన మేరకు అక్టోబరు 15, 16, 17 తేదీలలో పండుగ నిర్వహించాలని తీర్మానించారు. కార్యక్రమానికి దుర్గామాత ఆలయ అధ్యక్షులు పిట్టల సత్యం అధ్యక్షత వహించగా మునిసిపల్ చైర్ పర్సన్ పోకల జమున లింగయ్య, చంద్రగిరి రజమౌళి, లక్ష్మీనారాయణ నాయక్, వాంకుడోతు అనిత, గాదెపాక రాంచందర్, మారబోయిన పాండు, బొట్ల శ్రీనివాస్, మల్లిగారి చంద్రకళ రాజు, కర్రె శ్రీనివాస్, జూకంటి శ్రీశైలం, మంత్రి సుమలత శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 29: మండలంలోని రాఘవపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 1995-96 సంవత్సరంలో 7వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో సమ్మేళనం అయ్యారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు 28 ఏళ్ల తరువాత కలుసుకొని మురిసిపోయారు. అనాటి తీపి గుర్తులను జ్ఞాపకం చేసుకొని సంతోషించారు. ఈ సందర్భంగా 28 ఏళ్ల క్రితం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభారాణి, రాజయ్య, బిక్షపతి, రవీందర్, పూర్వ విద్యార్థులు గట్టు మంజుల, కాసాని పెద్దులు పాల్గొన్నారు.


రాఘవాపూర్‌లో సమ్మేళనమైన పూర్వవిద్యార్థులు

చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి అవసరం

కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ పోగుల సారంగపాణి


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 29: క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసానికి ప్రతీకలుగా నిలుస్తాయని కబడ్డీ అసోసియేషన్ జనగామ జిల్లా చైర్మన్ పోగుల సారంగపాణి తెలిపారు. మండలంలోని ఛాగల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో షూటింగ్‌బాల్ జూనియర్ బాల, బాలికల జిల్లాస్థాయి క్రీడా ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలని కోరారు. క్రీడల్లో నైపుణ్యాలను ప్రదర్శిస్తూ దూసుకెళ్లితే ఎంతో భవిష్యత్తు ఉంటుందన్నారు. షూటింగ్‌బాల్ జిల్లా ప్రధానకార్యదర్శి అన్నెపు కుమార్ మాట్లాడుతూ గ్రామలలో షూటింగ్‌బాల్ క్రీడకు క్రేజ్ పెరిగిందన్నారు. క్రీడలో మంచి నైపుణ్యాలు ప్రదర్శించిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి వరకు వెళ్లారని తెలిపారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్నవారికి బంగారు భవిష్యత్తు ఉందన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులు అక్టోబరు 3,4,5 తేదిలతో సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో షూటింగ్‌బాల్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ ఇనుగాల యుగేందర్ రెడ్డి, అధ్యక్షుడు మంద రమేష్, చిలుపూర్ మండలాధ్యక్షుడు పోలెపల్లి రంజిత్ రెడ్డి, సతీష్, చింతకింది సుధాకర్, పీడీలు, పీఈటీలు గోపాలకృష్ణ, దేవ్‌సింగ్, చందర్, దిలీప్, రాజు, అనిల్, అశోక్, రేణుక, కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక


రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కూనూరు విద్యార్థులతో పీడీలు, జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు

జఫర్‌గడ్, సెప్టెంబరు 29 : మండలంలోని కూనూరు జడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు సుతారి రిషిత, డి.అక్షయ, పల్లె గౌతమి (9వ తరగతి), వేముల హేమంత్ (10వ తరగతి), రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆదివారం హన్మకొండలో జిల్లా స్థాయి బాల్ బాడ్మింటన్ జూనియర్ విభాగంలో బాల బాలికలకు జరిగిన ఎంపిక పోటీల్లో కూనూరు విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరచడంతో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ తెలిపారు. ఎంపికైన వారికి అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు హన్మకొండ జెఎన్ స్టేడియంలో శిక్షణ శిబిరం నిర్వహిస్తారన్నారు. అక్టోబర్ 4న హైద్రాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో రిషిత, అక్షయ, గౌతమి, హేమంత్‌లు ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు తరఫున పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను ఎంఈవో ఎండి.పర్వేజ్, జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వీరన్న, ఉపాధ్యక్షుడు ఆయోధ్య, కోశాధికారి కాటం రాజిరెడ్డి, హైస్కూల్ పీడీ సాయికుమార్, తదితరులు అభినందించారు.

పోగొట్టుకున్న బ్యాగు అప్పగింత

చిలుపూర్, సెప్టెంబరు 29 : స్కూటీపై వెళ్తున్న ఓ మహిళ తన చేతి బ్యాగును పోగొట్టుకోగా పోలీసుల జోక్యంతో అట్టి బ్యాగును దొరకబట్టి తిరిగి మహిళకు అందజేశారు. ఏఎస్సై జయకుమార్ తెలిపిన వివరాల మేరకు. మండల కేంద్రానికి చెందిన సారంపల్లి రాధ చిన్నపెండ్యాల నుంచి చిలుపూర్ వైపు స్కూటీపై ఆదివారం వస్తుండగా ఆమె చేతి బ్యాగు వెంకటేశ్వర్లపల్లి క్రాస్‌రోడ్ వద్ద ప్రమాదవశాత్తు కిందపడిపోయింది. ఇంటికి చేరిన తర్వాత బ్యాగును పోగొట్టుకున్నట్లు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అటుగా వెళ్తున్న వేలేరు మండలంలోని వంకాయతం డాకు చెందిన గుగులోత్ నర్సింహులుకు దొరికింది. బ్యాగులో ఉన్న ఆమె సెల్‌ఫోన్ ఆధారంగా ఆ నంబర్‌కు కానిస్టేబుళ్ళు ఇంద్రాచారి, రాజు ఫోన్ చేశారు. అతడి ద్వారా బ్యాగును స్వాధీనం చేసుకుని సదరు మహిళకు అప్పగించారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన కొమ్మూరి



జనగామ, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి): టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్‌ను జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. జనగామ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే రాజయ్య పరామర్శ


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జఫర్‌గడ్, సెప్టెంబరు 29 : మండలంలోని హిమ్మత్‌నగర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన తాటికాయల సునీల్ అనే యువకుడి మృతదేహం వద్ద ఆదివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నివాళులు అర్పించారు. పార్టీ నాయకులతో కలసి ఆయన బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు యార సోమిరెడ్డి, రమేశ్ ఉన్నారు.

● స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కోల బిక్షపతి (60) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య గ్రామంలోని మృతుడి ఇంటిని సందర్శించి మృతదేహంపైన పూలమాల వేసి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడి కుమారుడు బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కోల హరికృష్ణను, రాజయ్య పరామర్శించి ఓదార్చారు. నాయకులు కనకం గణేష్, తాటికొండ సురేష్, చింత శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదల పక్షాన రాజీలేని పోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నేత రాపర్తి సోమయ్య


కేశిరెడ్డిపల్లిలో పతాకావిష్కరణలో పాల్గొన్న నేతలు

జఫర్‌గడ్, సెప్టెంబరు 29 : పేదల పక్షాన నిలిచి సమస్యలపై సీపీఎం రాజీలేని పోరాటం సాగిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. ఆదివారం మండలంలోని తిమ్మాపూర్‌లో ఎర్ర రవి అధ్యక్షతన సీపీఎం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని పాలక ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా పథకాన్ని వెంటనే అమలు పరచాలన్నారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. సమావేశంలో గ్రామ శాఖ నూతన పార్టీ కార్యదర్శిగా నీరటి కొమురయ్య ఎన్నికైనట్లు తెలిపారు. సమావేశంలో సీపీఎం నాయకులు యాతం సమ్మయ్య, సోమయ్య, రాపర్తి ఊర్మిళ, ఏలేంద్ర, నాగమ్మ పాల్గొన్నారు.

●బచ్చన్నపేట : ప్రజా సమస్యలపై పోరాడేది సీపీఎం పార్టీ ఒక్కటేనని ఆపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య అన్నారు. ఆదివారం మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామంలో సీపీఎం నాలుగవ గ్రామ మహాసభ నిర్వహించారు. పార్టీ పతాకావిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో ప్రజలు విసుగు చెందుతున్నారని, పేద, బడుగు వర్గాలకు అన్యాయం చేసేలా ప్రభుత్వాల నిర్ణయాలున్నాయని విమర్శించారు. ముఖ్యంగా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన అనంతరం కార్మికులు, ప్రజల హక్కులు హరించి వేస్తుందన్నారు. జిల్లా కమిటీ సభ్యులు విజేందర్, మండల కార్యదర్శి వెంకటేశ్, మినలాపురం ఎల్లయ్య, రామగల్ల అశోక్ పాల్గొన్నారు.

● స్టేషన్‌ఘన్‌పూర్ : కార్పొరేట్ శక్తులకు దేశాన్ని ప్రధాని మోదీ ప్రభుత్వం తాకట్టుపెట్టాలని చూస్తుందని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ తెలిపారు. ఆదివారం మండలంలోని కోమటిగూడెంలో జరిగిన సీపీఎం మహసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని కోమటీగూడెం, రంగరాయగూడెం గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు కొడపాక యాకయ్య, మారబోయిన మల్లయ్య, ఈదునూరి రామస్వామి పాల్గొన్నారు.

● రఘునాథపల్లి : సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు. మండలంలోని గబ్బెట గ్రామంలో ఆదివారం జరిగిన సీపీఎం గ్రామ మహాసభలో మహేందర్ మాట్లాడుతూ నిరుపేదల సొంత ఇంటి కలను నేరవేర్చడానికి అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఎం గ్రామ కార్యదర్శిగా ముక్కెర నాగరాజును రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంజ వెంకటస్వామి, పోషబోయిన అంజయ్య, సత్తిరెడ్డి పాల్గొన్నారు.